మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 77
పేజీలు : 3

సోమవారం
06.10.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## నిండు కుండలా నాగార్జున సాగర్

### -22 గేట్లు ఎత్తివేత



**టీ మీడియా, అక్టోబర్ 5, హైదరాబాద్ :** నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో జలాశయం నిండు కుండలా మారింది. దీంతో ప్రాజెక్టు 22 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 2.27 లక్షల క్యూసెక్కులుగా ఉంది. సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులను, ఎడమ కాల్వకు 8,896 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాగర్ పవర్ హౌస్‌కు 33,739 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 1.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 587.50 అడుగులుగా ఉంది. సాగర్ నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు, ప్రస్తుత నీటినిల్వ 305.80 టీఎంసీలుగా ఉంది.

# బంగాల్‌లో... భారీ వర్షాలు



## కొండచరియలు విరిగిపడి 17 మంది మృతి





- **విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ**

**టీ మీడియా, అక్టోబర్ 5, డార్జిలింగ్ :**

శనివారం రాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బంగాల్ డార్జిలింగ్ జిల్లాలోని మిరిక్‌తో పాటు సుఖియా పొఖారీ ప్రాంతాల్లో మట్టిపెళ్లలు విరిగిపడి 17మందికి పైగా మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వెంటనే అక్కడకు చేరుకున్న విపత్తు నిర్వహణ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డవారిని రక్షించి ఆస్పత్రులకు తరలించారు. నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి.

### విచారణ వ్యక్తం చేసిన ప్రధాని మోదీ

మరోవైపు బంగాల్ డార్జిలింగ్ ఘటనపై ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు అన్ని రకాల సహాయ చర్యలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. భారీ వర్షాల దృష్ట్యా డార్జిలింగ్ ప్రాంతంలో పరిస్థితిపై నిశిత పరిశీలన చేస్తున్నామని పేర్కొన్నారు.మిరిక్, కుర్సియాంగ్ పట్టణాలను కలిపే దుడియా ఇనుప వంతెన కూలి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కొండచరియలు విరిగిపడి బంగాల్, సిక్కిం మధ్య రోడ్లు తెగిపోయాయి. డార్జిలింగ్-సిలిగుడి మధ్య ప్రధాన రహదారి దెబ్బతింది. ఫలితంగా కాలింపాంగ్ జిల్లాలోని లావా-గోరుబతన్ స్ట్రెచ్ గుండా రాకపోకలు సాగించాలని ప్రయాణికులకు పోలీసులు సూచించారు. ముర్షిదాబాద్, బిర్భూమ్, నాడియా జిల్లాలతో పాటు డార్జిలింగ్, కాలింపాంగ్, కూచ్ బెహార్, జల్పైగురి, అలీపుర్దువార్‌లలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీస్తా, మాల్ వంటి పర్వత ప్రాంత నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. సిలిగుడి, టెరాయ్, డూయర్స్ ప్రాంతాల్లో కమ్యూనికేషన్, రవాణా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉండగా వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు డార్జిలింగ్‌లోని పర్యాటక ప్రదేశాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు.

### ఉత్తరాది జిల్లాల్లో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం

కుంభవృష్టి కారణంగా బంగాల్‌లోని ఉత్తరాది జిల్లాల్లో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. కొండచరియల విరిగిపడే ప్రమాదం ఉందనే హెచ్చరికలతో డార్జిలింగ్‌లోని టైగర్ హిల్, రాక్ గార్డెన్‌తో సహా పర్యాటక ప్రదేశాలను మూసివేయాలని స్థానిక యంత్రాంగం నిర్ణయించింది. డార్జిలింగ్ టాయ్ ట్రైన్ సర్వీసులను నిలిపివేశారు. మరోవైపు సిక్కింలోని అన్ని జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. భూటాన్‌లో దంచికొ డుతున్న వానల కారణంగా బంగాల ్‌లోని ఉత్తరాది జిల్లాల్లో ఆకస్మిక వరదలు పోటెత్తే ప్రమాదం ఉందని అంచనా వేసింది.
మరోవైపు బంగాల్‌లోని డార్జిలింగ్ సబ్‌డివిజన్‌లోని విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో జాతీయ విపత్తు దళం మూడు బృందాలను మోహరించిందని ఎన్?డీఆర్?ఎఫ్ డీఐజీ మొహ్సేన్ షాహెది తెలిపారు. కుండపోత వర్షాలు భారీ విధ్వంసాన్ని సృష్టించాయని, కొండచరియలు విరిగిపడ్డాయని తెలిపారు. ఈ ఘటనలో దాదాపు ఏడుగురు మరణించారని, కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. మాల్దా, కోల్‌కతా నుంచి అధికారులు మరో రెండు బృందాలను తరలిస్తున్నట్లు చెప్పారు.ఇదిలా ఉండగా భారీ వర్షాలకు తీస్తాతో సహా అనేక నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఫలితంగా మూగజీవాలు వరద ప్రవాహంలో చిక్కుకున్నాయి. కమర్?ఘాట్? ప్రాంతంలో ఏనుగుల గుంపు నీటిలో చిక్కుకుంది. కొన్ని చోట్ల జింకలు గ్రామల్లోకి ప్రవేశించాయి. మరోవైపు ఈశాన్య సరిహద్దులోని అలీపుర్దువార్ డివిజన్?లోని అనేక రైళ్లను అధికారులు రద్దు చేశారు. బంగాల్? నుంచి అసోంకు వెళ్లే అనేక రైళ్లు రద్దు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కొండ చరియలు విరిగిపడి రోడ్లు దెబ్బతినడంతో డార్జిలింగ్?లో ఉన్న పర్యటకులను బయటకు వెళ్లవద్దని సూచించారు.

# తిరుమల తరహాలో శ్రీశైలం క్షేత్రం

## మాస్టర్ ప్లాన్‌పై సీఎం చంద్రబాబు ఆదేశాలు



**టీ మీడియా, అక్టోబర్ 5, అమరావతి బ్యూరో:**

శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని సమగ్రమైన మాస్టర్ ప్లాన్?తో దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దేవాదాయ, అటవీశాఖ అధికారులతో సీఎం చర్చించారు.

### దిశానిర్దేశం చేసిన చంద్రబాబు, పవన్

అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ఈ నెల 16వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం వస్తున్న నేపథ్యంలో వివిధ అంశాలపై సీఎం, డిప్యూటీ సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయశాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో హాజరయ్యారు. జ్యోతిర్లింగం, శక్తి పీఠం రెండూ కలిగిన దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీశైలం ఆలయ సమగ్రాభివృద్ధి పై సీఎం చర్చించారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని చంద్రబాబు సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వస్తున్న నేపథ్యంలో రద్దీకి తగ్గట్టు వారికి సౌకర్యాలు కల్పించాల్సి ఉందని అన్నారు.

**ఆలయం కోసం 2 వేల హెక్టార్ల అటవీ భూమి**

దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల అటవీ భూమిని దేవాదాయశాఖకు కేటాయించేలా కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించుకొనేందుకు శ్రీశైలం రానున్న దృష్ట్యా ఆయనతో ఆలయ అభివృద్ధిపై చర్చించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను సైతం అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సీఎం సూచించారు.డోర్నాల, సుండిపెంట, ఈగలపెంట తదితర ప్రాంతాల సమీపంలో ఉన్న జాతీయ రహదారులను దేవాలయానికి కనెక్టు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆధ్యాత్మికంగా పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం తెలిపారు. భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

### విస్తృత సౌకర్యాల కల్పన

ఏపీలో ప్రముఖ దేవాలయాలన్నీ అటవీ, గిరులపైనే ఉన్నాయని వారసత్వంగా వచ్చిన ఈ ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా భక్తులకు విస్తృతమైన సౌకర్యాలను కల్పించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం శ్రీశైలంలో సరైన పార్కింగ్ సదుపాయాలు కూడా లేవన్న సీఎం, భూమి అందుబాటులో లేకపోతే పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించలేమని ఈ నేపథ్యంలో అధికారుల బృందం దిల్లీ వెళ్లి అటవీ మంత్రిత్వశాఖకు ఈ అంశాలను వివరించాలని సూచించారు.

### యాక్షన్ ప్లాన్ సిద్ధం

ఆయా ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతాలను కూడా రాష్ట్రప్రభుత్వం సంరక్షిస్తుందని చంద్రబాబు అన్నారు. పచ్చదనం పెంపు, అటవీ ప్రాంతాల అభివృద్ధిపై ఇప్పటికే కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన స్థాయిలో చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. శ్రీశైలం పులుల అభయారణ్యంలో పులుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని దీనికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

# తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం

## హైదరాబాద్‌లో వాహనదారుల ఇక్కట్లు

**టీ మీడియా, అక్టోబర్ 5, హైదరాబాద్ బ్యూరో:**



హైదరాబాద్ నగరం సహా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల వర్షం కురిసింది. నగరంలోని పంజాగుట్ట, అమీర్‌పేట్, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లక్డీకపూల్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లోయర్ ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, కుత్బుల్లాపూర్, చింతల్ సాయినగర్, మల్కాజిగిరి, ముషీరాబాద్, సికింద్రాబాద్ వెస్ట్‌మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాలకు రోడ్లు జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ పరిసర ప్రాంతాల్లోనూ వాన పడింది. జీహెచ్‌ఎంసీ, డీఆర్‌ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.

### ఏటూరు నాగారంలో 11 సెం.మీ వర్షపాతం

ములుగు జిల్లా ఏటూరు నాగారంలో అత్యధికంగా 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. లింగాల(ఖమ్మం)లో 10సెం.మీ, మొగడంపల్లి(సంగారెడ్డి)లో 9.8 సెం.మీ, పల్లెగూడెం(ఖమ్మం)లో 8.98 సెం.మీ, మేడారం(ములుగు)లో 8.43 సెం.మీ, పుల్కల్(సంగారెడ్డి)లో 7.45 సెం.మీ, గూడూర్(జనగామ)లో 7.38 సెం.మీ, వికారాబాద్ జిల్లా ఖాసింపూర్, బషీరాబాద్‌లో 7 సెం.మీ, పెరుమాండ్ల-సంకీస(మహబూబాబాద్)లో 7 సెం.మీ, కొండాపూర్(సంగారెడ్డి)లో 6.48 సెంటీమీటర్లు, మోమిన్‌పేట్(వికారాబాద్)లో 6.35 సెం.మీ వర్షపాతం, కూనారం(పెద్దపల్లి)లో 6.18 సెం.మీ, కాసిందేవిపేట(ములుగు)లో 8.78 సెం.మీ వర్షపాతం నమోదైంది.

### తెలుగు రాష్ట్రాలకు ఎల్లో అలర్ట్ :

బిహార్ నుంచి తమిళనాడు రాష్ట్రం వరకు ఉపరితల ఆవర్తనం ఆవరించి ఉంది. ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఐఎండీ తెలుగు రాష్ట్రాలకు ఎల్లో అలర్ట్?ను జారీ చేసింది. తెలంగాణలో చాలా ప్రాంతాలకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచన ఉందని తెలిపింది. కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల భారీ వర్షం పడే అవకాశాలున్నాయని వివరించింది. ఇటీవల దంచికొట్టిన వర్షాలకు నగరం అతలాకుతలమైంది. పలుచోట్ల లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. రోడ్లు చెరువులను తలపించాయి.

### ముంచుకొస్తున్న శక్తి తుపాను

ఈశాన్య, వాయవ్య అరేబియా సముద్రంలో శక్తి తీవ్ర తుపానుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పలు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. అక్టోబర్? 3వ తేదీ నుంచి 7 తేదీల మధ్య ముంబయి, ఠానే, పాల్ఘర్, రాయ్‌గఢ్, రత్నగిరి, సింధుదుర్గ్ ప్రాంతాలపై తుపాను ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. అలాగే మహారాష్ట్ర తీరంలో గంటకు 45-55 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అక్టోబర్? 5వ తేదీ వరకు ఉత్తర మహారాష్ట్ర తీరం వెంబడి సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. తుఫాన్? నేపథ్యంలో తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలను జారీ చేశారు.

# నవంబరు 22 కంటే ముందే బిహార్ పోల్స్

- పోలింగ్‌ను ఛట్ పూజలా సెలబ్రేట్ చేసుకోవాలి
- సీఈసీ మీడియా సమావేశం

**టీ మీడియా, అక్టోబర్ 5, ఢిల్లీ బ్యూరో:**

బిహార్ అసెంబ్లీ గడువు నవంబరు 22న ముగుస్తుందని, అంతకంటే ముందే రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహిస్తామని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్? కుమార్ ప్రకటించారు. బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను ఈ ఏడాది జూన్ 24న ప్రారంభించి, నిర్ణీత గడువుతేదీలోగా పూర్తి చేశామని ఆయన వెల్లడించారు. ఆదివారం పాట్నాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జ్ఞానేశ్? కుమార్ మాట్లాడారు. తొలిసారిగా బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ)కు కూడా తాము ట్రైనింగ్ ఇప్పించామని తెలిపారు.
ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో విరామం ఎరుగకుండా పనిచేసిన బీఎల్ఓలకు మానసిక మోటివేషన్ కోసం గౌరవ భత్యాన్ని చెల్లించామని ఆయన వెల్లడించారు. ఓటరు జాబితాలను శుభ్రం చేయడంలో బీఎల్ఓలు కీలక పాత్ర పోషించారన్నారు. తమ పని ద్వారా 90,217 మంది బీఎల్ఓలు ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించే విషయంలో యావత్ దేశానికి ఒక ఉదాహరణగా నిలిచారని జ్ఞానేష్ కుమార్ కొనియాడారు. ప్రజాస్వామ్యం దిశగా బాట ఎలా ఉంటుందో ఈ ప్రపంచానికి చూపించిన ఘనత బిహార్‌లోని వైశాలి జిల్లాకు





మిగతా 3లో..

# దగ్గుమందుపై... తెలంగాణ ఉక్కుపాదం..

- రాష్ట్రంలో అమ్మకాల నిలిపివేత

**టీ మీడియా, అక్టోబర్ 5, హైదరాబాద్ బ్యూరో:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అభంశుభం తెలియని చిన్నారుల వరుస మరణాలకు కారణం అవుతున్న దగ్గు మందుపై తెలంగాణ ప్రభుత్వం కొరడా ఝులిపించింది. రాష్ట్రంలోనూ ఇకపై కోల్డ్రిఫ్ సిరప్ వాడకంపై నిషేధం విధిస్తున్నట్టు పేర్కొంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కోల్డ్రిఫ్ సిరప్ తాగడం వల్ల చిన్నారులు చనిపోవడంతో, ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్న డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది.తమిళనాడు రాష్ట్రంలోని ఫార్మా కంపెనీ తయారు చేసిన ఈ కోల్డ్రిఫ్ సిరప్ తాగడం వల్ల రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో సుమారు 12 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చిన్నారుల పాలిట ప్రాణాపాయంగా పరిణమించిన ఈ దగ్గుమందును ఇకపై రాష్ట్ర ప్రజలు వాడొద్దని.. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది.



Public Alert – Stop Use Notice

Stop Use Notice Regarding Coldrif Syrup (Batch No. SR-13) Due to Toxic Adulteration

Press Note No. 78/DCA/2025 Date: 04-10-2025

The Drugs Control Administration, Telangana, has been alerted to reports of the tragic deaths of children in Madhya Pradesh and Rajasthan, reportedly linked to the consumption of Coldrif Syrup (Paracetamol, Phenylephrine Hydrochloride, Chlorpheniramine Maleate Syrup), Batch No. SR-13, Mfg. Dt. May-2025, Exp. Dt. April-2027, manufactured by Sresan Pharma, Sunguvarchathiram, Kancheepuram District, Tamil Nadu, which has been allegedly adulterated with Diethylene Glycol (DEG), a toxic substance.

In view of this, the public is hereby cautioned to immediately stop using Coldrif Syrup, Batch No. SR-13, if in possession, and report it to the local Drugs Control Authorities without delay.

The public may also report possession of the said drug directly to the Drugs Control Administration, Telangana, through the toll-free number 1800-599-6969, operational from 10:30 a.m. to 5:00 p.m. on all working days.

DCA Telangana officials are coordinating with the DCA authorities of Tamil



# ముగిసిన దసరా సెలవులు

## రద్దీగా మారిన విజయవాడ-హైదరాబాద్ హైవే



**టీ మీడియా, అక్టోబర్ 5, హైదరాబాద్ బ్యూరో:**
బతుకమ్మ, దసరా పండుగలు ముగియడంతో సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్?కు చేరుకుంటున్నారు. సెలవులు ముగియడంతో విజయవాడ -హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహన రద్దీ నెలకొంది. పల్లెల నుంచి నగరాల వైపు ప్రజలు తిరిగి వెళ్లడం ప్రారంభించడంతో రద్దీ ఏర్పడింది. కార్లు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి రావడంతో చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరాయి. ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్? సమస్య తలెత్తకుండా ట్రాఫిక్? పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోండి : రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి హైదరాబాద్?కు వస్తుండటంతో ఇవాళ, రేపు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సేవలు అందిస్తుంది. బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్ చేరే క్రమంలో వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. అందుకు తగిన ఏర్పాట్లను సైతం అధికారులు ఇప్పటికే చేశారు.ప్రత్యేకంగా కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండ, నల్గొండ, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్?నగర్ వంటి జిల్లాల నుంచి హైదరాబాద్?కు పెద్ద ఎత్తున ప్రయాణికులు వస్తున్నారు. జుబ్లీ బస్టేండ్?తో పాటు ఎంజీబీఎస్ వద్ద ప్రయాణికుల రద్దీ కనిపిస్తోంది. మరో వైపు రద్దీకి తగ్గట్లు ఆర్టీసీ తన నిర్ణయాలను తీసుకుంటోంది. ఇప్పుడు సెలవులు పూర్తైన తర్వాత తిరుగు ప్రయాణానికి ప్రయాణికులు సొంతూళ్ల నుంచి ఇప్పటికే బయలుదేరుతున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బస్సు సేవలను నిర్వహిస్తోంది.

### బస్సుల మధ్య ఇరుక్కుని నుజ్జయిన కారు

నల్గొండ జిల్లా చిట్యాల వద్ద విజయవాడ -హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్?లోని కృష్ణా జిల్లా నందిగామకు చెందిన గుర్రె జోష్ కుమార్, పైల మురళితో పాటు హైదరాబాద్ కొండాపూర్‌కు చెందిన చల్లా శ్రీహర్ష సాఫ్ట్‌వేర్ జాబ్?లు చేస్తున్నారు.

ఈ ముగ్గురూ ఆదివారం తెల్లవారుజామున కారులో నందిగామ నుంచి హైదరాబాద్ నగరానికి బయలుదేరారు. చిట్యాలకి చేరుకున్న టైంలో కల్వర్టు వద్ద ముందు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అకస్మాత్తుగా ఆగింది. దాని వెనుకే వెళ్తున్న కారు కూడా ఆగింది. అదే టైంలో వెనుక నుంచి వచ్చిన మరో ప్రైవేట్? బస్సు కారును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 2 బస్సుల మధ్య కారు ఇరుక్కుని నుజ్జునుజ్జు అయింది. కారులో ఉన్న చల్లా శ్రీహర్ష తలకు బలమైన గాయం అయింది. జోష్ కుమార్‌కి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వైద్యం కోసం నార్కెట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం శ్రీహర్షను హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



## ప్రజావాణి కార్యక్రమం రద్దు...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,అక్టోబర్ 5,పెద్దపల్లి:**
కలెక్టరేట్ లో రేపు సోమవారం రోజు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు.పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

- మామిళ్ళగూడెం కాల్వకు డ్రైనేజీ కట్టించాలి



**టీ మీడియా, అక్టోబర్ 5,ఖమ్మం :**
మామిళ్ళగూడెం పోస్ట్ ఆఫీస్ వద్ద వున్న మెయిన్ కాల్వకు ఇరువైపులా వెంటనే డ్రైనేజీ పనులు నిర్మాణం చేయాలని సి పి ఎంఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఆదివారం %జూవీ% పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పలు ప్రజా సమస్యలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ %గ్లా% సెంటర్ నుంచి వైరా రోడ్ మీదుగా మామిళ్ళగూడె పోస్ట్ ఆఫీస్ వద్ద వున్న ఈ మెయిన్ కాల్వ అతి ప్రధానమైనది అని, కానీ ముఖ్యమైన ఈ కాల్వకు ఇరువైపులా డ్రైనేజీ వాల్ లేకపోవడంతో వర్షాలు వచ్చినప్పుడు ఈ ప్రాంతం జలమయం అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్య పెండింగ్ లో వుందని స్థానిక కార్పొరేటర్ సమస్యలు పరిష్కారం చేయడంలో శ్రద్ధ పెట్టడం లేదు అని ఆరోపించారు. మేయర్, కమిషనర్ కు స్థానిక ప్రజలు పలుసార్లు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే కమిషనర్, మేయర్ ఈ ప్రాంతాన్ని పరిశీలించి తగిన నిధులు కేటాయించి మెయిన్ కాల్వకు సైడ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలోనే పాత బిల్డింగ్ లు నిరుపయోగంగా వుండటంతో అసాంఘిక కార్యకలాపాలు నడుస్తున్నాయి అని ఆరోపించారు. చీకటి పడితే మహిళలు ఈ ప్రాంతంలో ప్రయాణం చాలా కష్టంగా ఉంది అని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రజా సమస్యలపై స్థానిక కార్పొరేటర్, మేయర్, కమిషనర్ దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు భుక్యా ఉపేంద్ర, మచ్చా సూర్యం, జె వెంకన్న బాబు, పి వాసు, యాట రాజేష్, నాగేశ్వరరావు, హుస్సేన్, సుభాష్, మల్లికార్జున్ రెడ్డి, %హాఖ% షఫీ, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ వారిని దర్శించుకొన్న చిన్నా రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 5 ,పెబ్బేరు:**
ఆదివారంపెబ్బేర్ పట్టణ కేంద్రంలో వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్జిల్లెలచిన్నారెడ్డి దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించి పెబ్బేర్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు మండల నాయకులు చిన్నారెడ్డి గారిని శాలువులతో సన్మానించా కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ పెబ్బేర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణయ్య మాజీ ఎంపిటిసి మన్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సహదేవుడు కృపాకర్ రెడ్డి మహేష్ కుమార్ రెడ్డి ఆనంద్ సాగర్ ఎల్ల స్వామి తిరుపతయ్య, రాజు నాయక్ సతీష్ మహేష్ శెట్టి సుబ్బయ్య శెట్టి పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలే ఆయుధం

- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి- సీపీఐ(ఎం)




**టీ మీడియా, అక్టోబర్ 05, సింగరేణి (కారేపల్లి) :**
ప్రజా పోరాటాలే సీపీఐ(ఎం) ఆయుధమని ప్రజల కోసం పనిచేసిన వారిని గెలిపించుకునే చైతన్యం ప్రజలకు రావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, కెవిపిఎస్ జిల్లా నాయకులు తలారి దేవప్రకాష్ అన్నారు. కారేపల్లి భాగం రామనర్సయ్య భవన్ లో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడి వారు సమస్యలు పరిష్కరించే సత్తా సీపీఐ(ఎం) కు ఉందన్నారు. ప్రజా ప్రతినిధులుగా సీపీఐ(ఎం) బలపరిచిన వ్యక్తులతో నీతివంతమైన పాలన, పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. సీపీఐ(ఎం) ప్రాతినిధ్యంతో గతంలో పోడు హక్కులు, అభివృద్ధి పనులు సాధించుకున్నట్లు, సామాన్యులకు రక్షణ ఉన్న విషయం గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసి వచ్చే పార్టీలతో పొత్తు తో ముందుకు పోతామని, పొత్తులు లేకున్నా ఒంటరి పోరాటంతో సత్తా చాటేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. సింగరేణి మండలం లో 8 ఎంపీటీసీలు 16 గ్రామ పంచాయతీలలో పూర్తి బలం ఉందని, దానికి అనుగుణంగా ఎన్నికలలో పోటీకి అభ్యర్థుల ఖరారు చేస్తున్నట్లు తెలిపారు. ముండ్ల ఏకాంబరం అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, ఎస్.కే.బందేలి పాసిన్ని నాగేశ్వరరావు, శనగ రాంబాబు, అన్నారపు కృష్ణ తదితరులు ఉన్నారు.



## కాక 96వ జయంతి వేడుకలు

**టీ మీడియా, అక్టోబర్ 5, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని రామాలయం చౌరస్తాలో ఆదివారం గడ్డం వెంకటస్వామి కాక జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మహానేతకు ఘన నివాళులు అర్పించారు . అనంతరం మహంకాళి శ్రీనివాస్,వివేక్ యువసేన ఆధ్వర్యంలో డప్పు కళాకారులకు దుస్తుల పంపిణీ,నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం,పేదల కోసం,కార్మికుల కోసం జీవితాంతం పోరాడిన కాక సేవలు ఎప్పటికీ చిరస్మరణీయాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య,మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ,బత్తిని రవి,గంపల వీరస్వామి,పుల్లూరి కళ్యాణ్ ,పాల రాజయ్య,బంగారు ప్రసాద్ ,సంఘ రవి, సంఘ తిరుపతి,రామస్వామి, మల్లేష్ లు పాల్గొన్నారు.



## శంబిపూర్ కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు

- చర్చి గాగిలాపూర్ బిఆర్ఎస్ నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 5, మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నేత శంబిపూర్ కృష్ణ జన్మదిన సందర్భంగా చర్చి గాగిలాపూర్ బిఆర్ఎస్ నాయకులు శంబిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, సత్యనారాయణ, మురళి,రాజారెడ్డి, రఫీ, సతీష్, పండు,రాజు తదితరులు పాల్గొన్నారు.


## లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**టి మీడియా, అక్టోబర్ 5,పినపాక ప్రతినిధి:**
ఏజెన్సీ ప్రాంతాల పేదలకు వైద్య సేవలు అందించి వారికి బాసటగా నిలవడమే లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ముఖ్య ఉద్దేశ్యమని లయన్స్ క్లబ్ స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని కాలువ బజార్ ఎస్సీ కాలనీలో సుమారు 50 మందికి డయాబెటిక్ మరియు బిపి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాలనీ వాసులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ టెక్నీషియన్లు కావేరి, సక్కుబాయి, లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**టి మీడియా, అక్టోబర్ 5,పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల పరిధిలోనీ మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకుని,అందరూ రోజంతా సంతోషంగా ఆనందోత్సవాలతో గడిపి సహపంక్తి భోజనాలు చేశారు.



## రహదారిపై గుంతలు పూడ్చిన యువకులు

**టి మీడియా, అక్టోబర్ 5,పినపాక ప్రతినిధి:**
బూర్గంపాడు మండలం, మొరంపల్లి బంజర గ్రామం నుండి మండల కేంద్రమైన బూర్గంపాడు కు వెళ్ళే ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడి వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ప్రమాదంలో వాహనదారులు క్షతగాత్రులు కావటం, మృతి చెందటం జరుగుతున్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకోక పోవటంతో ఆదివారం మొరంపల్లి బంజర గ్రామ యువత అడుగు ముందుకేసి గుంతలను పూడ్చారు.జీతం కోసం పనిచేసే ఉద్యోగులకు, ప్రజాసేవకోసం రాజకీయలోకి వచ్చామని చెప్పుకునే రాజకీయ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా వారి సొంత ఖర్చుతో రోడ్డు పై గుంతలను పూడ్చటంతో యువకులను వాహనదారులు, గ్రామస్థులు అభినందించారు .



# నేలకొరిగిన వరి

- అన్నదాతల ఆశలకు ఉరి



**టీ మీడియా,అక్టోబర్ 5,ఎండపల్లి:**
ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయానికి అకాల వర్షం రూపంలో రైతు పండించిన పంట నెలకొరిగి రైతుల కంట్లో కన్నీరే మిగిలించిందని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రైతన్నలు కన్నీటి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలం లో ఆదివారం కురిసిన భారీ వర్షం వల్ల చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు సతీష్ అనే రైతు 5ఎకరాల పొలం సాగు చేయగా నేడు కురిసిన భారీ వర్షానికి 3ఎకరాల పొలం నెల మట్టం అయిందని కన్నీటి పర్యంతంఅయ్యారు.20రోజులు అయితే పంట చేతికి వచ్చేదని,అప్పులు చేసి వరి పంట వేసానని తనను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించి రైతులను అదుకొవాలని వేడుకున్నాడు. మండల వ్యాప్తంగా అకాల వర్షం కురువడం వల్ల అన్నదాతల కళ్లలో కన్నీటి ఆవేదనే కావస్తున్నది. మండలంలోని పలుగ్రామాలల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పంటచేతికి అందే సమయానికి తీవ్ర నష్టంవాటిల్లిందని నష్టపోయిన రైతులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్నికోరారు.



## హరీష్ రావుకి ఘన స్వాగతం

**టీ మీడియా, అక్టోబర్ 5,మేడ్చల్:**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ బస్టాండ్ వద్ద కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు , మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హరీష్ రావుని పూలమాలలతో సత్కరించారు. నాయకులు వెంకట్రామిరెడ్డి, నరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ, మంగయ్య, సూర్యనారాయణ, కౌశిక్ గౌడ్, అనిల్, శ్రీనివాస్, వినోద్, శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, రాములు, భాస్కర్,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాము కాటుకు మహిళా కూలి రైతు మృతి

**టీ మీడియా అక్టోబర్ 5 ముదిగొండ:**
పమ్మి గ్రామనికి చెందిన జాలాది రాధ కౌలుకి (50) చేస్తున్న పత్తి చేనులో కూలీలను తీసుకొని పని నిమిత్తం ఉదయం ఏడు గంటలకి పమ్మి గ్రామ శివార్లలో ఉన్న పత్తి చేనులో పత్తి వేరుతుండగా రక్తపింజర రాధను కాటు వేయడంతో ఒక్క సారిగా గట్టిగా కేకలు వేసింది. ఇది గమనించిన తోటి కూలీలు హుటా హుటిన దగ్గరలో ఉన్న నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో రాధ మృతి చెందారు. విషయం తెలియటంతో పమ్మి గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. రాధకు కుమారుడు, కూతురు ఉన్నారు.







## కొనసాగుతున్న కోట మైసమ్మ జాతర

- సెలవు దినంతో పెరిగిన రద్దీ

**టీ మీడియా, అక్టోబర్ 05, సింగరేణి (కారేపల్లి):**
ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ జాతర నాలుగో రోజు కొనసాగుతుంది. ఆదివారం సెలవు దినం కావడంతో జాతరకు రద్దీ పెరిగింది. ఐదు రోజులపాటు జరిగే ఈ జాతర సోమవారంతో ముగియనుంది. దేవదాయ శాఖ అధికారులు సోమవారం జాతర ఉండి ఆదాయం లెక్కించనున్నారు. జాతర లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చివరి దశకు చేరుకోవడం అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ జాతరకు ఖమ్మం రూరల్ ఏసిపి పరిధిలోని పోలీస్ స్టేషన్ల నుండి ఎస్ఐ లను, సిబ్బందిని వినియోగించారు .పోలీసు అధికారుల నిరంతర నిఘా, పర్యవేక్షణ తో జాతర సాఫీగా సాగింది. జాతర కు శనివారం కురిసిన వర్షం కొంత ఆటంకం కలిగించిన తర్వాత భక్తులు యధావిధిగా జాతరను సందర్శించారు.

# ఆయిల్ ఫెడ్ అవకతవకలపై దర్యాప్తు జరపాలి

- రైతుల రాష్ట్ర సదస్సు లో జూలకంటి రంగారెడ్డి
- ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం




**టీ మీడియా, అక్టోబర్ 5,ఖమ్మం:** ఆయిల్ ఫెడ్ సంస్థ లో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి అని, రైతు నేత మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం ఖమ్మం స్వర్ణ భారతి కళ్యాణమండపం లో ఆయిల్ పామ్ రైతుల రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుంబూరు మహేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది. సదస్సు లో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన సరైన పద్ధతి లో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వకపోవడం తో పాటు రైతులకు ఇబ్బందులు తలెత్తినప్పుడు భాధ్యత తో పరిష్కారం చేయకపోవడంతో రైతులు ఆయిల్ పామ్ సాగు కి రైతులు ముందుకు రావడం లేదని అన్నారు, భారత దేశంలో ఏభై లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం నేరవేరలంటే కేంద్ర ప్రభుత్వం పామాయిల్ ధర పడిపోకుండా కనీస మద్దతు ధర టన్నుకు ఇరవై ఐదు వేల రూపాయలు నిర్ణయం చేయాలని కోరారు. బహుళ జాతి సంస్థలు ఒత్తిడి కి లొంగిన ప్రభుత్వాలు పామాయిల్, పత్తి దిగుమతి సుంకం తగ్గింపు, లేదా పూర్తిగా ఎత్తివేయడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఆయిల్ ఫెడ్ రైతులకు సరఫరా చేసిన మొక్కలు జన్యు పరమైన లోపం తో గెలలు రాక ఐదు నుంచి ఏడు సంవత్సరాలు పెంచి తోటలు తొలిగించే పరిస్థితి ఏర్పడింది అని అలాంటి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు. ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలు ప్రస్తావించేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు దృష్టి సారించాలని కోరారు

రైతు సంఘం నేతలు తుంబూరు మహేశ్వర రెడ్డి,బొంతు రాంబాబు మాట్లాడుతూ విదేశాల నుంచి ఆయిల్ పామ్ మొలకలు దిగుమతి చేసి ఆయిల్ ఫెడ్ సంస్థ నర్సరీ లో పెంచకుండా ప్రైవేటు యాజమాన్యాల నర్సరీ లో పెంచడం, వాటిని రైతులకు సరఫరా చేయడం ఆఫ్ టైప్ వచ్చి గెలలు రాక రైతులు ప్రభుత్వం కు, ఆయిల్ ఫెడ్ సంస్థ కు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని కోట్ల రూపాయలు నష్టం పై సమగ్ర విచారణ జరిపి దోషాలను తేల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు ప్రభుత్వం పరిశ్రమలు ఉంటే 13 ప్రాంతాల్లో ప్రైవేటు యాజమాన్యాల లోనే సంస్థలకు అనుమతులు ఇచ్చి 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పంప్ సాగు చేయించడం అంటే భవిష్యత్తులో వేలాది మంది రైతులు ప్రైవేట్ కంపెనీల దయాదక్షిణాలపై జీవించాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చిన రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా పామాల్ పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో ఆయిల్ ఫామ్స్ కావడానికి వాతావరణంతో పాటు ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ కూడా కారణమని విద్యుత్ ప్రైవేట్ పరం కాకుండా పామాయిల్ రైతులు జాగ్రత్త పడాలని సూచించారు. ఆయిల్ ఫామ్ రైతులతో పాటు సంస్థ రైతులను అంతర్జాతీయ సంస్థలు జాతి ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ విధానాలు తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని రైతులు చైతన్యవంతంగా తమకు జరుగుతున్న నష్టం పై సమిష్టిగా స్పందించాల్సిన అవసరం తరుణంలో మునిపన్నడు లేని విధంగా ముందుకు వచ్చిందని అన్నారు ఒక శాస్త్రీయమైన ప్రణాళిక అబద్ధంగా విస్తరించాల్సిన ప్రభుత్వం హడావుడిగా పెంపుదలకు ప్రయత్నం చేయటంతో దుష్ఫలితాలు వచ్చి రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారని దీనికి పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీదనే ఉందని అన్నారు. గతంలో గెలలు రాని మొక్కలు విషయంపైకేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన శాస్త్రవేత్తల బృందం నివేదికను బహిరంగపారచాలని డిమాండ్ చేశారు. కొకెర పాటి పుల్లయ్య,కారం శ్రీరాములు మాట్లాడుతూ ఆయిల్ పామ్ రైతులకు అవసరమైన కలెక్షన్స్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఉమ్మడి కుటుంబం జిల్లాలో సాగును దృష్టిలో పెట్టుకొని పామాయిల్ పరిశ్రమలను ఆధునికీకరణ చేయాలని కోరారు రాజకీయాలకు అతీతంగా రైతులు ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కోరారుఈ రాష్ట్ర సదస్సు లో రావు జోగి బాబు, చేలికాని వెంకట్రావు, దొడ్డ చక్రధర్ రెడ్డి వనపర్తి జిల్లా బుచ్చన్న నల్గొండ గురువారెడ్డి సూర్యాపేట సంగీత రెడ్డి, చింత నిప్పు చలపతిరావు, ధనమ్మ, పాషా, సత్యనారాయణ రెడ్డి, దొడ్డ లక్ష్మీనారాయణ కొప్పుల కృష్ణయ్య వారి పల్లి పూర్ణచంద్రరావు అమరనేని అప్పారావు యనమద్ది రామకృష్ణ, దొడ్డపనేని కృష్ణార్జున్, సంక్రాంతి పురుషోత్తం, కట్టా రాంబాబు , చావవేణు , యనమద్ది లెనిన్, సంక్రాంతి నర్సయ్య,దుగిని అజయ్ తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## నవంబరు 22 కంటే ముందే

# బిహార్ పోల్స్

దక్కిందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసినందుకు ఓటర్లు అందరికీ సీఈసీ అభినందనలు తెలిపారు.

### -రెండు రోజులుగా రాష్ట్రంలోనే ఈసీ సమీక్షలు

ఎస్ఐఆర్‌ను విజయవంతం చేసిన స్ఫూర్తినే త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ కనబర్చాలని బిహార్ ప్రజలకు జ్ఞానేశ్? కుమార్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యపు పండుగలుగా పేరొందిన పోలింగ్ తేదీలను ఛట్ పూజా మహొత్సవాల్లా ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. బిహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయని, వీటిలో ఎస్టీలకు 2, ఎస్సీలకు 38 రిజర్వ్ అయ్యాయని ఆయన చెప్పారు. ఎన్నికల సంఘం మొత్తం టీమ్ గత రెండు రోజులుగా రాష్ట్రంలోనే ఉందన్నారు. ఎన్నికల ఏర్పాట్ల అంశంపై బిహార్ పోలీసులు, దర్యాప్తు సంస్థలు, నోడల్ అధికారులతో ఈసీ అధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు.

### -మాక్ పోల్స్‌ను పోలింగ్ ఏజెంట్లు స్వయంగా చూడాలి

“ఎన్నికల్లో పారదర్శకత కోసం మాక్ పోల్స్‌ను నిర్వహించడం తప్పనిసరి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులంతా వారి పరిధిలోని పోలింగ్ బూత్‌లకు పోలింగ్ ఏజెంట్లను నామినేట్ చేయాలి. ఓటింగ్ ప్రారంభం కావడానికి ముందే పోలింగ్ బూత్‌లకు పోలింగ్ ఏజెంట్లు చేరుకోవాలి. మాక్ పోల్స్‌ను ఆ ఏజెంట్లు స్వయంగా చూడాలి. పోలింగ్ బూత్‌లో ఓటింగ్ ప్రక్రియ ముగిశాక అక్కడున్న ప్రిసైడింగ్ అధికారి నుంచి ఫామ్ 17సీని పొందాలి” అని సీఈసీ జ్ఞానేశ్? కుమార్ సూచించారు.

### -ఇంటి నంబరు గురించి బెంగ వద్దు

“సొంత ఇళ్లు లేని వారు లేదా స్థానిక సంస్థ నుంచి ఇంకా ఇంటి నంబరును పొందని వారు తమ సమీపంలోని ఏదైనా ఒక ఇంటి నంబరును ఇవ్వొచ్చు. లేదంటే ఇంటి నంబరు స్థానంలో జీరో రాయొచ్చు. దీని గురించి ఓటర్లు బెంగపడాల్సిన అవసరం లేదు. అర్హులైన వారు ఓటుహక్కును కోల్పోయారనే ఆందోళన ఉన్నా, అనర్హులైన వారికి ఓటుహక్కును ఇచ్చారనే అభ్యంతరం ఉన్నా లేవనెత్తే, క్లెయిమ్ చేసే అవకాశం అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు ఉంది. అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల దాఖలు చివరితేదీకి 10 రోజుల ముందు వరకు ఈ అంశంపై వారు స్థానిక ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ల (ఈఆర్ఓ)కు సమాచారాన్ని ఇవ్వొచ్చు. వీటికి ఈఆర్ఓలు సత్వరం పరిష్కారాన్ని చూపిస్తారు. ఇంకా టైం మిగిలే ఉంది. దీన్ని రాజకీయ పార్టీలు సక్రమంగా వాడుకోవచ్చు. బిహార్‌లో 1.60 లక్షల మందికిపైగా బూత్ లెవల్ ఏజెంట్లను రాజకీయ పార్టీలే నామినేట్ చేశాయి. ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ఓటర్ల జాబితా ఫ్రీజ్ అవుతుంది” అని సీఈసీ జ్ఞానేశ్? కుమార్ తెలిపారు.

### -ప్రతి జిల్లాకు ఒక వ్యయ పరిశీలకుడి నియామకం

“ఎన్నికల వ్యయాలకు సంబంధించిన మార్గదర్శకాలను మేం జారీ చేస్తాం. దీన్ని పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక వ్యయ పరిశీలకుడిని నియమిస్తాం. రెవెన్యూ సర్వీసులకు చెందిన అధికారికి ఈ బాధ్యతలను అప్పగిస్తాం. వ్యయ పరిశీలకులే అందరు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల ఖాతాలను పర్యవేక్షిస్తారు. అందరు అభ్యర్థులు ఈసీ రూల్స్‌ను ఫాలో కావాల్సిందే. ఒకవేళ ఎవరైనా అభ్యర్థికి క్రిమినల్ రికార్డు ఉంటే వార్తాపత్రికల ద్వారా ఆ సమాచారాన్ని ప్రజలకు తెలియపర్చాలి” అని సీఈసీ జ్ఞానేశ్? కుమార్ చెప్పారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు పునరంకితం

- చరిత్రలో నిలిచిపోయేలా శత వసంత ముగింపు సభ
- ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశంలో వక్తలు




**టీ మీడియా, అక్టోబర్ 5,ఖమ్మం :** ఉద్యమ గుమ్మం నుంచి రణ నినాదంతో పునరుత్తేజంతో కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి జరగాలని సిపిఐ జాతీయ నాయకులు పిలుపునిచ్చారు. రానున్న కాలం కమ్యూనిస్టులదేనని కమ్యూనిస్టులు లేని వ్యవస్థ మనజాలదని విస్తరణకు పునరంకితం కావడమే -మనముందున్న కర్తవ్యమని వక్తలు పేర్కొన్నారు. సిపిఐ శత వసంతాల ముగింపు సభ డిసెంబర్ 26న జరగనున్న నేపథ్యంలో సన్నాహాక -సమావేశం ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్లో జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షులు డాఎం కె. నారాయణ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఖమ్మంకు ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆంధ్రా మహాసభ ద్వారా నైజాం పతనానికి నాంది పలికిన ఖమ్మంలో శత వసంత వేడుకల ముగింపు సభ జరగడం అభినందనీయమన్నారు. -పలు చారిత్రిక ఉద్యమాలకు, పోరాటాలకు నిలయమైన ఖమ్మం శ్రామిక జనవాణిని వినిపించడంలో ముందు వరుసలో నిలిచిందన్నారు. అమిత్ మావోయిస్టులను తుదముట్టిస్తామని అంటున్నాడని మావోయిస్టులు అంతం కావచ్చు కానీ ఆ సిద్ధాంతం అంతం కాదని నారాయణ తేల్చి చెప్పారు. దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో పాటు గ్రామ గ్రామానికి కమ్యూనిస్టు పార్టీ విస్తరణే లక్ష్యంగా -శత వసంత సభను నిర్వహించడం జరుగుతుందని నారాయణ తెలిపారు.

### ఆర్ఎస్ఎస్ అధికార కాంక్ష : పల్లా వెంకటరెడ్డి

ఆర్ఎస్ఎస్ఈ అధికార కాంక్ష అని వందేళ్ల చరిత్రలో ప్రజల గురించి ఏనాడు పనిచేసిన దాఖలాలు లేవని ఆర్ఎస్ఎస్ అంటే విభజన, - విధ్వంసం మాత్రమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి తెలిపారు. సన్నాహాక సమావేశంలో పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ “ఉద్యమ గుమ్మం ఖమ్మంలో శత వసంత ముగింపు సభ జరగనుండడం గొప్ప విశేషమని ఆయన అన్నారు.కమ్యూనిస్టులే ఈ దేశానికి రక్ష, రాజకీయ ప్రత్యామ్నాయం అని వెంకట రెడ్డి తెలిపారు. అధ్యక్షత -వహించిన సాంబశివరావు మాట్లాడుతూ త్యాగాల చరిత్రతో కమ్యూనిస్టులు ముందుకు సాగుతుంటే స్వార్ధ చింతనతో ఆర్ఎస్ఎస్ అధికారమే “లక్ష్యంగా పని చేస్తుందన్నారు.సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ -నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు టిఎం మూర్తి పుదుచ్చేరి రాష్ట్ర కార్యదర్శి సలీం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు తదితరులు ప్రసంగించగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆహుతులను వేదిక మీదకి ఆహ్వానించారు. తదితరులు పాల్గొన్నారు. ముగింపు సభను పురస్కరించుకుని పలువురు భారీగా -విరాళాలు సమర్పించారు.

# కాలయముడైన కొడుకు

## -తల్లిని కడతేర్చాడు



**టీ మీడియా, అక్టోబర్ 5, ప్రొద్దుటూరు :**సినిమాల మీద వ్యామోహంతో ఉద్యోగం రాలేదు. మానసిక ఒత్తిడితో ఆ కోపాన్ని తల్లిపై చూపించి యముడు అయ్యాడు. హైదరాబాద్ నుంచి వచ్చి ఉదయాన్నే తల్లిని చంపి హాలులోకి ఈడ్చుకుని వచ్చి తన కసాయితనాన్ని బయట పెట్టాడు ఆ కొడుకు. ఒళ్లు గగుర్పాటుకు గురి చేస్తున్న ఈ సంఘటన కడప జిల్లాలో వెలుగు చూసింది.

కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈ దారుణం చోటుచేసుకుంది. శ్రీరామ్ నగర్ వీధిలో కన్న తల్లిని అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశాడు కుమారుడు. ఉప్పలపాటి లక్ష్మీదేవి ప్రొద్దుటూరు ఈశ్వరరెడ్డి నగర్ లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తోంది. భర్త విజయభాస్కర్ రెడ్డి బ్రాందీ షాపులో పని చేసేవాడు. ప్రస్తుతం ఇంట్లో ఉంటున్నాడు. వీరికి యస్వంత్ కుమార్ రెడ్డి ఒక్కడే సంతానం. మూడు సంవత్సరాల క్రితం బీటెక్ పూర్తి చేసి సినిమాలలో నటించాలనే కోరికతో హైదరాబాద్‌లో ఉంటున్నాడు. కొంత కాలంగా యశ్వంత్ మానసిక స్థితి సరిగా లేదని హైదరాబాద్ లోని ప్రయివేటు డాక్టరు వద్ద ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆదివారం (అక్టోబర్ 5) ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నుండి ఇంటికి వచ్చిన యశ్వంత్ తండ్రి నిద్రపోతున్న రూముకు బయట నుంచి లాక్ చేశాడు. తల్లిని ఇంట్లోనే అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేసి ఇంట్లో నుండి లాగుతూ బయట వరండాలో పడుకోబెట్టాడు. ఇంట్లోని హాలులో కూర్చొని మొబైల్ ఫోన్‌లో శివుడి పాటలు వింటూ కూర్చున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. భయంతో వణికిపోయారు కుటుంబసభ్యులు. పోలీసులకు విషయం తెలిసి సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. యశ్వంత్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సినిమాలలో నటించాలనే కోరిక బలంగా ఉండటంతో తల్లిని తరుచూ డబ్బులు ఇవ్వమని వేధించేవాడని, ఈ క్రమంలోనే తల్లి యశ్వంత్‌ను మందలించేదని కుటుంబ సభ్యులు అంటున్నారు. మానసిక స్థితి సరిగా లేకపోవడంతో కన్నతల్లి అని చూడకుండా అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన స్థానికుంగా తీవ్ర కలకలం సృష్టిస్తోంది.

# భారీ వర్షాలకు 51 మంది బలి

## -అండగా ఉంటామని ప్రధాని మోదీ హామీ



**టీ మీడియా, అక్టోబర్ 5, ఢిల్లీ బ్యూరో::** నేపాల్?లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో మృతి చెందిన వారి సంఖ్య 51కి చేరింది. తూర్పు నేపాల్?లో గత24 గంటల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడ్డ ఘటనల్లో ఈ మరణాలు సంభవించాయి. అత్యధికంగా ఇల్లాం జిల్లాలో 37 మంది ప్రాణాలు కోల్పోయారు. సూర్యోదయ, మంగ్సేబంగ్, దేవ్ మై ప్రాంతాల్లోనూ మరణాలు నమోదయ్యాయి. పలువురు గాయపడగా అనేకమంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సహాయక సిబ్బంది తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో నేపాల్ సైన్యంతో పాటు పోలీసులు, ఇతర సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. ఎగువ ప్రాంతాల్లోని వానలకు కాఠ్ మాండూ లోయలోని భాగమతి, బిష్ణుమతి సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు, దుకాణాల్లోకి వరదనీరు చేరుతోంది. నదీ పరివాహక ప్రాంతాల్లోని రోడ్లపై ప్రయాణాలు చేయవద్దని ప్రజలను అధికారులు సూచించారు. కాఠ్ మాండూ సహా అనేక జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసి, ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశం ఉందని నేపాల్ వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

### ప్రధాని మోదీ విచారం

నేపాల్‌లో సంభవించిన ప్రకృతి విపత్తుపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్ ప్రజలకు భారత్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అక్కడి ప్రజలకు అవసరమైన సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఎక్స్? వేదికగా తెలిపారు.

## గంగారంతండా లో యువ శాస్త్రవేత్త

# అశ్విని విగ్రహం

**టీ మీడియా, అక్టోబర్ 05, సింగరేణి (కారేపల్లి):** సింగరేణి మండలం, గంగారంతండాకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నునావత్ అశ్విని గతేడాది ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లోని ఐసీఏఆర్–నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయోటిక్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐబీఎం)లో జరగనున్న సదస్సులో పాల్గొనడానికి తండ్రి నునావత్ మోతిలాల్ తో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కు వెళ్లే క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమయ్యగూడెం ఆకేరు వాగును దాటే క్రమంలో కారు గల్లంతు అయ్యింది. దీంతో కార్లో ప్రయాణిస్తున్న డాక్టర్ అశ్వినితో పాటు తండ్రి మోతిలాల్ ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. వారి స్మారకార్థం, గ్రామస్తులు కుటుంబ సభ్యులు గ్రామంలో డాక్టర్ అశ్విని మోతిలాల్ విగ్రహాలను నిర్మించి వాటిని ఆదివారం అశ్విని తల్లి నేజి, సోదరుడు అశోక్ కుమార్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ పార్టీల నాయకులు హాజరై నివాళులర్పించారు.





# విశాఖ బీచ్‌లో కొట్టుకుపోయిన విదేశీయులు

**టీ మీడియా, అక్టోబర్ 5,విశాఖ:**

బీచ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. యారాడ బీచ్‌లో స్నానానికి దిగిన ఇద్దరు యువకులు.. అలల తాకిడికి కొట్టుకుపోయారు.వివరాల్లోకి వెళ్తే.. ఇటలీ నుంచి ఇండియా పర్యటనకు 16 మంది యాత్రికులు వచ్చారు. ఈ క్రమంలోనే ఆదివారం నాడు వారు వైజాగ్‌కు వచ్చారు. యారాడ బీచ్‌లో సేద తీరుతున్న సమయంలో అలల తాకిడికి ఇద్దరు సముద్రంలోకి కొట్టుకుపోయారు. ఎప్పటికప్పుడు అలల వేగాన్ని అంచనా వేయకపోవడంతో వారిని ఒక్కసారిగా అలలు లోపలికి లాక్కుపోయాయి. అయితే వారి కేకలు విన్న స్థానికులు వెంటనే లైఫ్ గార్డ్స్‌కు సమాచారం అందించారు. కొట్టుకుపోతున్న ఇద్దరిని రక్షించేందుకు ప్రయత్నించారు. వీరిలో ఒకరు మృతిచెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.